కర్నూలు | నంద్యాల
వార్త
II జూన్ 2022 ఆదివారం పేజీలు 4

రూ 2 కోట్లతో నిర్మించిన భవనాలను ప్రారంభించిన మంత్రి బుగ్గన

కోవెలకుంట్ల,జూన్ 10,ప్రభాతవార్త

రాష్ట్ర అర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాదరెడ్డి యంయల్ఎ కాటసానిరామిరెడ్డితో కలిసి రూ 2 కోట్ల రూపాయలతో నిర్మించిన భవనాలను ప్రాంభించారు. శనివారము మండల కేంద్రమైన సంజామల్లో రూ 1.20కోట్లతో నిర్మాణము చేపట్టిన మండల ప్రజాపరిషత్ కార్యాలయంను అలాగే రూ 50లక్షలతో నిర్మించిన పశువైద్యవాలను,అలాగే రూ 35లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రము అర్థిక మంత్రి బుగ్గన లాంచనంగా ప్రారంబించి ప్రజలకు అంకితము చేశారు .ఈయన వెంట యంయల్ఎ కాటసానిరామిరెడ్డి, యంపి పోచాబ్రహ్మనందరెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండంసూర్యప్రకాశ్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎబ్రోతుల పాపిరెడ్డి, మండల ఉపాద్యాక్షులు చిన్నబాబు, మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతుకు ఆశాజనకమైన నైరుతి రుతుపవనాలు కదలుతుండడంతో రైతు కళ్లల్లో ఆనంద బాష్పలు కనిపిస్తున్నాయి..రోజు 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతతో అల్లాడిస్తున్న ఎండవేడి స్థానంలో శనివారంచల్లదనంతో కూడిన వాతావరణం చోటు చేసుకుంది. కాగా కేరళలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు కదులుతున్న నేపథ్యంలో రాబోయే 24 గంటల్లో పలు ప్రాంతాల్లో నైరుతి నైరుతి రుతుపవనాలు ముందుకు సాగేఅవకాశం ఉన్నట్లుగా వాతావరణం శాఖ ప్రకటించింది..ఇక ఆదివారం తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షం పడే సూచన ఉన్నట్లుగా కూడా వెల్లడించింది.. అక్కడక్కడా వడగాల్పులు కూడా వీచే అవకాశం ఉన్నట్లుగా వాతావరణ శాఖ పేర్కొంది.. లేదా కొన్ని చోట్ల ఉరుములతో కూడిన వర్షం లేదా జల్లులు కురిసే సూచనలు ఉన్నట్లుగా పేర్కొంటున్నారు..అలాగే ఈదురుగాలులు గంటకు 30 నుండి 40 కిలోమీటర్లు వేగంతో వీచే సూచన కనిపిస్తోంది.. సోమవారం కూడా ఉరుములు మోరుపుల పరిస్థితి కొన్నిచోట్ల కనిపించే సూచన ఉందని తెలుస్తోంది.. సముద్ర తలంపై గంటకు 40 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో వీచే ఈదురు గాలులు మరింత ఒత్తిడిగా మారి గంటకు 55 కిలోమీటర్ల వేగం పుంజుకునే వీలుందనే హెచ్చరికను చేసారు.. దీంతో రైతులు సాగుకు సిద్ధం చేసుకున్న పొలాల వైపు నడకను సాగించారు.. ముఖ్యంగా ఏరువాక పున్నమి సందర్భంగా ఎద్దులకు విరామం ప్రకటించిన రైతులు ఈ తొలకరికి ఎద్దులకు పనిపెట్టారు.. నైరుతి రుతుపవనాలుతోనే రైతు తన వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్తాడు.. మరి వానదేవుడు ఈ రూపంలోనైన రైతును కరుణించాలని కోరుకుందాం..పైరు బాగాపెరిగి పంటలు దిగుబడి రావాలని ఆశపడుదాం..

కోసిగి, జూన్ 10, ప్రభాతవార్త

లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ నిర్మాణం,నిత్యాన్నదానాన్ని సందర్శించిన పీఠాధిపతులు



మద్దికెర,జూన్ 10,ప్రభాతవార్త : కసాపురంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి నూతన రాతి దేవాలయ నిర్మాణం,నిత్యాన్నదానాన్ని ఉరవకొండ తాలుక పాల్తూరు ఉజ్జయిని శాఖ మండపం కలవోడ సంస్థానం యొక్క పీఠాధిపతులు చెన్న వీరస్వామి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి చెన్న వీరస్వామి మాట్లాడుతూ భగవంతుడు చేసే సంకల్పం భూమి మీద ఉన్నటువంటి మనుషుల ద్వారా నెరవేర్చుకుంటాడని ఆ మనిషి పవిత్రుడై జ్ఞాన శక్తి సత్యవంతుడై అన్ని ఉంటేనే మాత్రమే ఇటువంటి ధర్మకార్యం చేయించుకుంటాడన్నారు. అటువంటి అన్ని గణగుణాలు ఉన్న గుంతకల్ నివాసి తలారి పరుశురాముడు మనసులో ఆ ఆంజనేయస్వామి కొలవై ఈ కోవెల నిర్మాణం చేయిస్తున్నాడన్నారు. ఆంజనేయస్వామి యొక్క సంకల్పం కావచ్చు అనుకుంటాను ఆంజనేయస్వామి యొక్క తల్లిదండ్రులు అంటే సీతారాములు ఆ సీతారాములంటే ఆది నారాయణ స్వామి యొక్క అవతారమన్నారు. శ్రీ లక్ష్మీ నారాయణస్వామి నా తల్లిదండ్రులు ఇక్కడే ఉండాలని అనుకుని అందుకు తగినటువంటి శ్రద్ధవంతుడు దైవ భక్తుడైనటువంటి వ్యక్తి ద్వారా ఆలయ నిర్మాణం చేయిస్తున్నారన్నారు. నా జీవితంలో ఇది మర్చిపోలేని రోజు అని ఎందుకంటే ఈ పవిత్రమైన పుణ్యస్థలంను అన్నదానాన్ని దర్శించుకున్నందుకు అన్నిటికంటే సాక్ష్యాత్తు ఆ శ్రీమన్నారాయణుడే కొలవై ఉన్నాడని మహా అద్భుతమైన పుణ్యక్షేత్రంగా ఆలయం అవుతుందన్నారు. శనివారం 127వ రోజు 300నుంచి 500మంది భోజనం చేస్తున్నారంటే చాలా గొప్ప విషయమన్నారు. ఇలాంటి ఆలయ దైవ కార్యములు అన్నదాన పుణ్యకార్యం నందు ప్రజలందరు భాగస్వాములై స్వామి,అమ్మవారు కృపకు పాత్రులవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున స్వామి,మురళీ,రవి,అనుమప్ప,ధ్యానం రాము,రత్న,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మద్దిలేటయ్యకు రూ.13.40లక్షల ఆదాయం

బేతంచెర్ల,జూన్10,ప్రభాతవార్త: ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం ఒక్కరోజే రూ.13,40,027ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతరామచంద్రుడులు తెలిపారు. స్వామి వారి ఆలయ పున:నిర్మాణం పూర్తికావడంతో మూలవీరాట్‌ను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు విరివిగా తరలివచ్చారు.దీంతో ఆలయ పరిసరాలన్ని జనసందోహంగా మారింది.భక్తులు స్వామివారికి వివిధ రూపాల్లో మొక్కులు తీర్చుకున్నారు.ఇందులో భాగంగా పుట్టెంటుకలు,తలనీలాలు,వివిధ సేవ టిక్కెట్లు,లడ్డూ ప్రసాదాలు,దుకాణాల లీజులు తదితర వాటి ద్వారా రూ.13,40,027ల ఆదాయం చేకూరినట్లు వారు తెలిపారు.ఇందులో స్వామివారి ఆలయ పున:నిర్మాణ నిమిత్తం రూ.2,80,116లు భక్తులు విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు.మండల పరిధిలోని బుగ్గానిపల్లెతండాకు చెందిన ఐఏఎస్ అధికారి చిన్నరాముడు స్వామివారి దర్శనానికై తండావాసులతో కలిసి పాదయాత్ర చేసి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఐఏఎస్ అధికారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం వేదపండితులు ఐఏఎస్ అధికారి దంపతులకు స్వామివారి జ్ఞాపికలను అందజేసి వేద ఆశీర్వదం అందించడం జరిగింది.స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు కోవిడ్ నిబంధనలు పాటించాలని వారు కోరారు.

వాన వస్తే డ్రైనేజీ నీరు ఇళ్లలోకి..

హొళగుంద,జూన్ 10,ప్రభాతవార్త : మండల కేంద్రమైన హొళగుందలో స్థానిక కుమ్మరవీధిలో వర్షం వస్తే డ్రైనేజీ నీరు ఇళ్లలోకి చేరుతున్నాయని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొన్న కురిసిన భారీ వర్షానికి వర్షపునీరు ఇంట్లోకి చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. డ్రైనేజీనీరు ఇళ్లలోకి చేరడంతో దుర్వాసన వెదజల్లిందన్నారు. వర్షపునీటిలో పాములు,తేళ్లు కొట్టుకొస్తాయని అవి ఇళ్లలోకి చేరితే ఎలా అని కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. అలాగే కొరిచేవంకలో పూడిక తీయించి డ్రైనేజీవ్యవస్థను సరిచేయాలని పంచాయతీ అధికారులను కోరారు. అలాగే వంకపై అక్రమ కట్టడాలు నిర్మించడం వల్ల వర్షపునీరు సరిగా వెళ్లడం లేదని కావున అక్రమ కట్టడాలను తొలగించాలని అధికారులను వేడుకున్నారు. మున్ముందు ఇలా జరుగకుండ పంచాయతీ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి కాలనీవాసుల సమస్యను త్వరితగతిన తీర్చేలా చర్యలు చేపట్టాలని వారు పేర్కొన్నారు.

ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉండాలి

-విలేజ్ క్లినిక్‌ల ద్వారా పేదలకు మెరుగైన వైద్యసేవలు
-జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

నంద్యాల, జూన్ 10, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులో ఉండాలని ప్రతి గ్రామంలో నిరుపేదలకు విలేజ్ క్లినిక్‌ల ద్వారా అధునిక వైద్యం అందించేందుకు రూపొందించిన ప్రణాళికలను జిల్లావ్యాప్తంగా అమలుచేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.రాగిరి వెంకటరమణ పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన నంద్యాల జిల్లా ఏర్పడిన తరువాత జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అధ్వర్యంలో 24/7 సమయంలో డాక్టర్లు, వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి సేవలు చేస్తున్నామని డిఎంఅండ్‌హెచ్ఓ పేర్కొన్నారు. జిల్లాలో 52 ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలు, 16 అర్బన్ హెల్త్ సెంటర్ల ద్వారా ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విలేజ్ క్లినిక్‌ల్లో ఇద్దరు డాక్టర్లను సిబ్బందిని నియమించామని వారి ఎల్లవేళల అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతిప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో ఇద్దరు సివిల్ అసిస్టెంటు సర్జన్లు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, గ్రేడ్-2 ల్యాబ్ టెక్నిషియన్, గ్రేడ్-2 ఫార్మసిస్టు, ఎంపిహెచ్ఇఓ, హెల్త్ ఎడ్యుకేటర్, హెల్త్ సూపర్‌వైజర్లు, జూనియర్ అసిస్టెంటు, ఎల్‌డి కంప్యూటర్, ఎఫ్ఎన్ఓ, శానిటరీ అటెండర్‌తో కలిపి ప్రతి పిహెచ్‌సిలో 14 మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. నాడు నేడు కింద 40 ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలు ఎంపిక చేసి అధునిక వసతి సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ట్రైబల్ ఏరియాల్లో ఉన్న గ్రామాలకు అధునిక వైద్యసేవలు అందించేందుకు కొత్తగా ఎర్రమట్టం, చాగలమర్రి, గోకవరం, నారాయణపురం, కొట్టాల చెరువు, కొత్తపల్లె, గాజులపల్లె, తిమ్మాపురం, రుద్రవరం, అహోబిలం, ఆలమూరు, శ్రీశైలం, బైర్లూటి, నర్సాపురంలో ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వైద్యులు వైద్యసేవలు పేదలకు అందించాలని నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రతి వైద్యాధికారి రోజు రిపోర్టును సబ్‌మిట్ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే గర్భిణి స్త్రీల సుఖప్రసవాన్ని సాధారణ కాన్పులను చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పిహెచ్‌సి నూతన అధునికరణ కోసం లక్షలాది రూపాయలు నాడు నేడు పథకం కింద ఖర్చుచేశారని పేద ప్రజలు ఈసౌకర్యాలు పొందేందుకు వైద్యసిబ్బంది కృషిచేయాలని సూచించారు. జిల్లాలో 52 పిహెచ్‌సిలలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం సరఫరా చేసిన మందులు పేదలకు ఉచితంగా అందించాలన్నారు. 104,108 సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలోని పాండురంగాపురం, జిల్లెల, కడుమూరు, దామగట్ల, చాపిరేవులతో పాటు పలు పిహెచ్‌సిలను తనిఖీలు నిర్వహించారు.

నష్టపోయిన ప్రతిరైతును ఆదుకుంటాం - ఎమ్మెల్యే శిల్పా

- ఉద్యానశాఖ అధికారులపై రైతుల ఆగ్రహం -
అఫీసులో కూర్చొని పంట నష్టపరిహారాన్ని లెక్కించిన వారిపై చర్యలు తప్పవు

మహానంది, జూన్ 10, ప్రభాతవార్త : నష్టపోయిన ప్రతిరైతు కుటుంబాన్ని అదుకుంటామని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శనివారం మహానంది మండలంలోని అరటి పంట ఈదురుగాలులతో వర్షానికి అధిక మొత్తంలో అరటి పంటకు నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహానందిలోని పలు గ్రామాల్లో పర్యటించారు. మహానంది మండలంలో ఈదురుగాలులతో కూడిన వర్షానికి వేల ఎకరాల్లో అరటి పంట నష్టం వాటిల్లడం జరిగింది. రైతులకు కోట్లాది రూపాయలు నష్టం జరిగిందని వాటిని పరిశీలించడానికి అన్ని గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. దెబ్బతిన్న పంటను చూస్తే చాల బాధేస్తుందని చేతికి వచ్చిన పంట నేలపాలు కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉద్యానశాఖాధికారులు ప్రతి రైతు పొలాలు సందర్శించి నష్టపరిహారాన్ని పూర్తిస్థాయిలో రైతులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని వారిని అదేశించారు. మాది రైతు ప్రభుత్వం రైతుల సమస్యలు దృష్టిలోపెట్టుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో కార్య క్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈవిషయాన్ని జిల్లా కలెక్టరుతో చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రితో మాట్లాడి పంట నష్టం జరిగిన విధానాన్ని వాటియొక్క వివరాలు తెలియజేస్తానని తెలిపారు. ఈవిషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేవిధంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని పంటలు ఈక్రాఫ్ నమోదు చేయకపోవడంపై ఉద్యానశాఖ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు తప్పనిసరిగా ఈక్రాఫ్ నమోదు చేయాల్సి పోయి నమోదు చేయకపోవడంతో అరటి పంట వేసుకున్న రైతులకు నష్టపరిహారం ఏవిధంగా చెల్లించాల్సి వస్తోందని వాటిని కూడ గుర్తించి ప్రతే్యక జాబితాను తయారుచేసి పంపించాలని అధికారులను అదేశించారు. సచివాలయంలో పంట నష్టం జరిగిన రైతు యొక్క వివరాలు ముందుగా లిస్టు ప్రకటించాలి, ఇంకా ఏవరైనా పంట నష్టపరిహారాన్ని రాయించుకోకపోతే వారు గ్రామంలో చాటింపు వేయించి నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అదేశించారు. ఉద్యానశాఖ అధికారులపై పంట నష్టాన్ని అఫీసులో కూర్చొని అంచనా వేస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో వ్యవసాయశాఖ విఎఎలు ఇచ్చిన పంట నష్టం రిపోర్టుల అధారంగా పంట నష్టపరిహారాన్ని అందించాల్సిన వ్యవసాయ అధికారులు కంప్యూటర్ ముందు కూర్చొని వాటిని కోత విధించే విధంగా ఉద్యానశాఖ అధికారులు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఉద్యానశాఖ అధికారులకు జరిగిన పంట నష్టపరిహారాన్ని నమోదుచేసి వారికి నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, నాగభూపాల్‌రెడ్డి, ఉద్యానశాఖ వ్యవసాయశాఖ అధికారులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఇక్కట్లు ఇప్పట్లో తీరేనా..

-రూ.2624 కోట్లతో నాసిరకం పరికరాలు కొనుగోలు
-రూ.3669 కోట్లు ట్రూ అఫ్ చార్జీలతో పేదలపై భారం
-మాజీ ఎమ్మెల్యే భూమా ధ్వజం

నంద్యాల విద్య, జూన్ 10, ప్రభాతవార్త : వైసీపీ పాలనలో జగన్ అధికారంలోకి వచ్చాక విద్యుత్ కోతలు అధికమయ్యాయని పేదలపై పెనుభారం మోపారని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించి ఏమైంది అంటూ ప్రశ్నించారు. టిడిపి హాయంలో ఏపీని లోటు విద్యుత్ నుంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా చంద్రబాబు నాయుడు మార్చితే 2022 నుంచి విద్యుత్ లోటు కనిపిస్తోందని కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత 2022లో పవర్ హాలి డే ప్రకటించి ఏప్రిల్ రోజుకు 40-50 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఏర్పడిందన్నారు. రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ఏమైంది అంటూ ప్రశ్నించారు. వైస్ ఆవినాష్‌రెడ్డికి చెందిన షిర్డిసాయి ఎలక్ట్రికల్ నుంచి రూ.2624 కోట్లు ఖర్చుచేసి నాసిరకం విద్యుత్ పరికరాలు కొనుగోలు చేసిన ఈ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. రాష్ట్రంలో ట్రూ అఫ్ చార్జీల పేరుతో ప్రభుత్వం రూ.3,669 కోట్ల భారాన్ని 1.47 కోట్ల కుటుంబాలపై 14.65 లక్షల వాణిజ్య, 1.63 లక్షల పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లపై మోపిందన్నారు. కేంద్రం తీసుకునే రైతు వ్యతిరేక నిర్ణయాలను తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తే జగన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం తనపై వున్న కేసుల ఉంచి బయట పడేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాలకు వంతపాడుతున్నారని అరోపించారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని 2024లో టిడిపి అధికారంలోకి తెచ్చేందుకు టిడిపినే మా నమ్మకం అన్న ధీమాను ప్రతిఒక్కరు వ్యక్తం చేసు్తన్నారని పేర్కొన్నారు. సమావేశంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

హంద్రీనీవా బ్రిడ్జి..ఇసుకతో మునక..!

:- వర్షం వస్తే వేల ఎకరాలలో పంట నీటి మునక

దేవనకొండ,జూన్ 10,ప్రభాతవార్త : మండల పరిధిలోని పల్లెదొడ్డి-గద్దెరాళ్ల గ్రామాల మధ్యన హంద్రీనీవా కాలువ ప్రవహిస్తుంది. అయితే కుంకనూరు రెవెన్యూలోని 761,762,763సర్వే నంబర్లలో దాదాపుగా వేల ఎకరాలలో పొలాలు ఉన్నాయి. బ్రిడ్జి నిర్మించిన చోట పెద్ద వంక ఉంది. వర్షపునీరు కిందకు వెళ్లటానికి బ్రిడ్జి మొత్తం ఇసుకతో నిండిపోయింది. దీంతో వర్షాకాలంలో వర్షాలు ఎక్కువైతే పెద్ద వంక ద్వారా వర్షపునీరు వచ్చిందంటే వేల ఎకరాల్లో పంటలు నీట మునిగి నష్టపోక తప్పడం లేదు. చుట్టుపక్కల రైతులు పలుసార్లు హంద్రీనీవా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తమ సమస్యను పరిష్కరించడం లేదని కావున ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని రైతులు తెలిపారు.

నిరాశ్రయులైన విద్యార్థుల మధ్యలో జన్మదిన వేడుకలు

నంద్యాల హాస్పటల్, జూన్ 10, ప్రభాతవార్త : అమ్మా...నాన్న...లేని నిరాశ్రయులైన విద్యార్థులు పుట్టిన రోజు పండుగలు జరుపుకోవడం వారి జీవితంలో మరుపురాని సంఘటనగా నిలుస్తుంది. అందుకు నిదర్శనంగా నంద్యాల పట్టణంలోని నందమూరినగర్‌లో స్టార్ సొసైటి అధ్వర్యంలో నిర్వహించబడుతున్న నిరా శ్రయులైన వసతి గృహం నందు 15వ వార్డు ఎఎన్ఎం పి వెంకటలక్ష్మీ తన 42వ జన్మదిన వేడుకలు నిరాశ్రయుల విద్యార్థుల మధ్యలో జరుపుకున్నారు. ఈసందర్భంగా పి వెంకటలక్ష్మీమాట్లాడుతూ ఇటువంటి విద్యార్థుల మధ్యలో జన్మదినాన్ని జరుపుకోవడం చాల ఆనందంగా ఉందన్నారు. వీరికి ఈదినం కేక్‌తో పాటు కలర్ రైస్ చికెన్ చేయించడం జరిగింది. వీరికి ప్రతిసంవత్సరం 6 మంది విద్యార్థులకు డ్రస్‌లు ఇప్పిస్తానన్నారు. ఈకార్యక్రమంలో 15వ వార్డు సచివాలయ ఆశా వర్కర్, వార్డు వాలంటీర్లు, స్టార్ సొసైటి అధ్యక్షురాలు వై రాజేశ్వరమ్మ, వార్డన్ నాగలక్ష్మీ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

పత్తికొండ,జూన్ 10,ప్రభాతవార్త : నందమూరి బాలకృష్ణ 63వ జన్మదిన వేడుకలు శనివారం స్థానిక తేరుబజార్‌లో నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ తాలుక అధ్యక్షుడు సింగం శీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు హాజరై కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్‌గా సేవలందిస్తూ ఎమ్మెల్యేగా సేవలందిస్తూ తెలుగు రాష్ట్రాల్లో ప్రజల మన్ననలు పొందిన నాయకుడుగా ఎంతో మహోన్నతమైన సేవలు చేస్తున్న నందమూరి బాలకృష్ణ నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబశివరెడ్డి,రామానాయుడు, బత్తిన లోకనాథ్,మీరా హుస్సేన్,సోముల నాయక్,బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్థావరంపై దాడులు.... ఒకరు అరెస్ట్

ఆదోనిటౌన్, జూన్10, ప్రభాతవార్త ; ఆదోని పట్టణంలోని ఇస్వీ కొండపై ఉన్న నాటుసారా తయారీ కేంద్రంపై దాడులు చేసి అక్కడునన సారా తయారీ కోసం సిద్ధం చేసిన 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ శనివారం విలేకరులకు తెలిపారు. పది లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ముద్దాయి బోయ ఉదయ్‌కుమార్‌ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు శివప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, పోలీసిసిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిపై పోరాటాలకు సన్నద్ధం

నంద్యాల టెక్కె, జూన్ 10, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా అభివృద్ధికి, ప్రజా సమస్యలపై పోరాటాలకు సన్నద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడుతో పాటు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫకృద్దీన్, పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్‌లు పాల్గొన్నారు. సమావేశంలో కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి పనులు జరగడం లేదని, ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని జిల్లా పరిధిలోని నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యేలు వైఫల్యం చెందారని విమర్శించారు. శ్రీశైలం రిజర్వాయర్ ద్వారా కృష్ణానదీ జలాలను ఇతర రాష్ట్రాలకు తాగు, సాగు నీరు అందిస్తున్న నంద్యాల జిల్లాలోని అనేక ప్రాంతాంల్లో ప్రజలు తాగునీఇకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సిద్ధేశ్వరం అలుగు నిర్మాణంతో వేలాది ఎకరాలకు సాగునీరుతోపాటు ప్రజలకు తాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికి అలుగు నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యలపై పోరాడేందుకు సన్నద్ధం కావాలని కార్యవర్గ సమావేశంలో తీర్మానించడం జరిగిందని, ఈనెల 18, 19 తేదిలలో మహానందిలో రాజకీయ సైదాంతిక శిక్షణ, 25న మహిళా సమాఖ్య రాష్ట్ర సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి రంగనాయుడు తెలిపారు.

కోలనుభారతి క్షేత్రంలో సప్తమి తిథి పూజలు

కోత్తపల్లి,జూన్10, ప్రభాతవార్త ; కోలనుభారతి క్షేత్రంలో సప్తమి తిథి సందర్భంగా శనివారం మంత్రోపదేశంతో ,శాస్త్రోత్తంగా అమ్మవారిని ఛారుఘోషిని నదీజలాలతో అభిషేకము ,అర్చనలు ,కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు దూరప్రాంతలనుంచి కోలనుభారతి అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న సప్తశివాలయలను దర్శించుకున్నారు. అనంతరం 30 మందిచిన్నారులకు వారి తల్లిదండ్రులు ఆలయ పురోహితులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో బీజాక్షరాలు,అక్షరాభ్యాసాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

తమిళనాడు వెళ్లి రక్తదానం చేసిన దాత - అభినందించిన రోగి బంధువులు

ఆదోనిలీగల్, జూన్10, ప్రభాతవార్త ; తమిళనాడు పట్టణం వేలూరు సీఎంసీ రాణిపేట్ క్యాన్సర్ ఆస్పపత్రిలో కర్ణాటక రాష్ట్రం రాయచూరు పట్టణానానికి చెందిన బసవన్నగౌడ్ అనే రోగికి కిడ్నీ క్యాన్సర్‌తో బాధపడుతూ అడ్మిట్ అయ్యాడు. అత్యవసరంగా ఏ-వీ బ్లడ్ అవసరం కావడంతో కర్నూలు జిల్లా ఆదోని జనసేవా సామాజిక సేవా సంస్థ కార్యదర్శి విరుపాక్షిస్వామికి సమాచారం ఇవ్వగానే రక్తదాత శ్రీరామ్ తమిళనాడు వేలూరుకు వచ్చి రక్తదానం చేశారు. స్వచ్ఛందంగా 33 సార్లు రక్తదానం చేసినట్లు ఆయన చెప్పారు. ఆపద సమయాల్లో ఉన్న వారికి తమవంతుగా ప్రతిఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన శ్రీరామ్‌ను రోగి బంధువులు అభినందించారు. కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందవరం మల్లికార్జునగౌడ్, విరుపాక్షిస్వామిలు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపట్ల అసక్తి పఠనాశక్తి పెరగాలి

నంద్యాల హాస్పటల్, జూన్ 10, ప్రభాతవార్త ; విద్యార్థులు వేసవి విడిది ఆహ్లాదంగా గడిపేందుకు గ్రంధాల యంలోని కథల పుస్తకాలు చదివి మెరుగైన జ్ఞానాన్ని పెంపొందించుకోవ డానికి వేసవి విజ్ఞాన శిబిరాలు ఎంతగానో తోడ్పడతాయని పింగళి సూరన గ్రంధాలయ ఇంచార్జీ అధికారి శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం వేసవి శిక్షణా శిబిరాలు ముగింపు వేడుకలు గ్రంధాలయంలో నిర్వహించారు. సెలవుల్లో గ్రంధాలయంలోని కథల పుస్తకాలు చదవడం పట్ల వారిలో అసక్తి పఠనాశక్తి పెరుగుతుందని పేర్కొన్నా రు. చదివే అలవాటు మూలంగా జ్ఞానం పెరుగుతుందన్నారు. కథలు చదివించడం, వినిపించడం, చదివి వినిన కథలు తిరిగి చెప్పించడం, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్స్, పాటలు పాడించడం వంటి అనేక కళలను విద్యార్థులకు నేర్పించడం జరిగిందన్నారు. పదవి వీరమణ చేసిన లైబ్రెరియన్ సుబ్బారావు, విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని జ్ఞానాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్తుకు మెరుగైన బాట ఏర్పడుతుందన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సమావేశంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జ్ఞానజ్యోతులు గ్రంథాలయాలు - గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ

పగిడ్యాల, జూన్ 10,ప్రభావార్త : జ్ఞానజ్యోతులు గ్రంథాలయాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. పగిడ్యాల తెలుగు విజ్ఞాన కేంద్రంలో వేసవి విజ్ఞాన శిభిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిభిరము ముగిసిన అనంతరం గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అరేభియన్ నైట్ అద్భుత కథలో అదృష్టం తెచ్చి పెట్టిన రాగినాణెం కథను విద్యార్థుల చేత చదివించి వివరించారు. విద్యార్థులు కలర్స్ పేపర్లతో గ్రంథాలయాన్ని అలంకరించారు. విద్యార్థులకు బిస్కెట్లను గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల, మోడల్‌స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ముగిసిన సమ్మర్ క్యాంప్

బేతంచెర్ల,జూన్10,ప్రభాతవార్త: విద్యార్థులకు వేసవి కాలంలో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం మే 10వ తేది నుండి జూన్ 11వ తేది వరకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగిసినట్లు గ్రంథాలయాధికారి మధుశేఖర్ శనివారం తెలిపారు. ఇందులో భాగంగా చివరి రోజు విద్యార్థులకు క్యారమ్‌బోర్డు ,డ్రాయింగ్,చదరంగం ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందని ఇందులో గెలుపొందిన విద్యార్థులకు వ్యాపారవేత్త తిమ్మారెడ్డిచేత బహుమతులను అందజేసినట్లు ఆయన తెలిపారు. సమ్మర్ క్యాంప్‌తోపాటు వూ లవ్ రీడింగ్ పోగ్రామ్ ప్రతి ఆదివారం గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.

పిడుగుపాటుకు ఎద్దు మృతి..

:-త్రుటిలో ప్రమాదం నుండి బయటపడ్డ రైతు..

కోసిగి, జూన్ 10, ప్రభాతవార్త : ఉరుములు, మెరుపులతో శనివారం సాయంత్రం భీకరంగా వీచిన గాలులు, ఆకాశంలో భారీ పిడుగులు పడ్డాయి.. దీంతో కోసిగికి చెందిన మానుకింద ఈరన్న అనే రైతుకు చెందిన ఎద్దు మృతి చెందింది.. కోసిగి సమీపంలోని బూగేని చెరువు వద్ద ఉన్న తన పొలంలో మూడు ఎద్దులతో పనిచేసి, ఇంటికి వచ్చేందుకు సిద్దపడుతుండగా ఒక్కసారి ఉరుములు మెరుపులు వచ్చాయి.. అలాగే భీకరంగా గాలులు వీచడంతో అక్కడే నిలిచి పోయాడు.. అంతలోనే భారీ శబ్దంతో మూడు ఎద్దుల మద్య పడింది.. దీని ప్రభావంతో గుజరాత్ రాష్ట్రం గిర్ జాతికి చెందిన ఎద్దు మృతి చెందింది.. మిగతా ఎద్దులకు ప్రమాదం తప్పింది.. కాగా అక్కడే ఉన్న రైతు మానుకింద ఈరన్న చేతికి పిడుగు ప్రభావం తగలడంతో చేయి కొద్దిసేపు చొచ్చుబడి పోయింది.. అయితే పెద్ద ప్రమాదం నుండి బయట పడినట్లు రైతు తెలిపారు.. తాను కర్ణాటక రాష్ట్రం రాయచూర్ నుండి ఈ గిర్ జాతికి చెందిన ఎద్దును రూ.40వేల పెట్టి కొనుగోలు చేసినట్లు, ఎద్దు పిడుగు పాటుకు మృతి చెందడంతో తాను తీవ్రంగా నష్టపోయానని రైతు ఈరన్న వాపోయాడు.. మృతిచెందిన ఎద్దు వద్ద కూర్చొని విలపించాడు.. ప్రభుత్వం ఆదుకుని సాయం చేయాలని రైతు కోరారు..

మొక్కలు మానవకోటికి ప్రాణాధారం

:- రిలయన్స్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధి చిన్నహ్యాట నాగరాజు

ఆలూరు,జూన్ 10,ప్రభాతవార్త : మొక్కలు మానవకోటికి ప్రాణాధారమని రిలయన్స్ ఫౌండేషన్ సంస్థ,ఆర్‌డిపి ప్రతినిధి చిన్నహ్యాట నాగరాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని కురువల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్‌డిపి స్వచ్ఛంధ సంస్థలు మరియు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్లాంట్ ఫర్ లైఫ్ అనే కార్యక్రమాన్ని ఎంచుకుని గ్రామంలో హౌస్ హోల్డ్ హార్టికల్చర్ మరియు సామూహిక స్థలాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి నాగరాజు మాట్లాడుతూ మొక్కలు మానవకోటికి ప్రాణాధారమని మనం విడుదల చేసే కార్బన్‌డయాక్సైడ్‌ను పీల్చుకుని మనకు ప్రాణవాయువు అయిన ఆక్సిజన్‌ను మనకు అందించి ఎంతో మేలు చేస్తాయన్నారు. కావున మొక్కలను మనమందరం కూడా కాపాడుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. హౌస్ ఓల్డ్ హార్టికల్చర్‌లో భాగంగా నేరేడు,జామ,ఉసిరి మొక్కలను అందచేశారు. ఈ కార్య క్రమంలో విద్యాకమిటీ చైర్మన్ బొగ్గుల రాముడు,ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దయ్య,పొదుపు మహిళలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో తాత్కాలిక తరగతులు నిర్వహించవద్దు

ఆదోని రూరల్,జూన్ 10,ప్రభాతవార్త : ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక తరగతులు నిర్వహించవద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఉదయం 8గంటల నుంచి మద్యాహ్నం 1గంట వరకు అదే భవనంలో(బాలికల జూనియర్ కళాశాల) తరగతులు నిర్వహిస్తామని అధికారులు తెలిపారని మరి ఈ సమయంలో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే బాలికల కోసం బస్సు సౌకర్యం కల్పించడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నారా..అని ప్రశ్నించారు. ఇంటర్ చదువుతున్న బాలికలు మద్యాహ్నం వరకు మాత్రమే చదువుకోవటం వలన నాణ్యమైన విద్య అందడం సాధ్యమేనా అన్నారు. మరోసారి ప్రభుత్వం,పాలకులు ఉన్నతస్థాయి విద్యాధికారులు పునరాలోచించి ఉన్నతమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఘనంగా ఎమ్మెల్యే బాలక్రిష్ణ జన్మదిన వేడుకలు

నందికొట్కూరు,జూన్ 10,ప్రభాతవార్త: సినీనటుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. శనివారం అభిమానులు కేక్ కట్‌చేసి స్వీట్లను పంపిణి చేశారు. అనంతరం అనాధ ఆశ్రమంలో, ప్రభుత్వ వైద్యశాలలో అన్నదానం, పండ్లు,బ్రెడ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బాలక్రిష్ణ ఫ్యాన్ నాయకులు బండారు శ్రీను, తిమ్మారెడ్డి, భాష తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వినర్‌గా రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగ

తుగ్గలి,జూన్ 10,ప్రభాతవార్త : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వినర్‌గా రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగను ఎంపిక చేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ తెలిపారు. శనివారం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో ఎన్‌జిఓ హోం నందు ఎమ్మార్పీఎస్ ముఖ్య నేతల సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ హాజరు కావడం జరిగిందన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ ముఖ్యనేతల సమావేశానికి తుగ్గలి మండలం నుండి రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగ,మారెళ్ల చిన్న మాదిగలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ జూలై 7న ఎమ్మార్పీఎస్ స్థాపించి 29సం॥లు కావస్తున్న నేపథ్యంలో విజయవాడ నగరంలో జింఖానా గ్రౌండ్ నందు మాదిగల జనజాగృతి సభను నిర్వహించబోతున్నామని తెలిపారు. కావున ఈ సభకు ఏపిలోని లక్షలాదిమంది మాదిగలు హాజరై ఈ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునివ్వడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వినర్‌గా రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) జిల్లా కోకన్వినర్‌గా ఉన్న తనను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వినర్‌గా ఎమ్మార్పీఎస్ పార్టీ పెద్దలు నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దీంతో ఆయన పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి మాయ మాటలను ప్రజలు నమ్మరు

- టిడిపితోనే ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ
- టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి,జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి

మంత్రాలయం,జూన్ 10,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి,జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో టిడిపితోనే భవిష్యత్‌కు గ్యారెంటీ అనే కా ర్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు మహానాడులో తెలియజేసిన మహాశక్తి,యువగళం,అన్నదాత,ఇంటింటికీ నీరు,బిసిలకు ప్రత్యేక రక్షణచట్టం,పూర్‌టురిచ్ పథకాల వలన బడుగు,బలహీన వర్గాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఏపి రాష్ట్రానికి చంబ్రాబును మరలా ముఖ్యమంత్రిని చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపి జెండాను ఎగుర వేయడానికి ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,మండల కన్వీనర్ పన్నగ వెంకటేష ,అడివప్పగౌడు,చెన్నబసప్ప,దివాకర్‌రెడ్డి,బసలదొడ్డి ఈరన్న,జ్ఞానేష్,వక్రాని వెంకటేశ్వర్లు,కోసిగ ్యయ,వీరారెడ్డి,ఎల్లారెడ్డి,చావడి వెంకటేష్,బిసి సెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి,కృష్ణమోహన్‌రెడ్డి,వట్టెప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే విత్తనాలు విక్రయించాలి

గోనెగండ్ల,జూన్ 10,ప్రభాతవార్త : పత్తి,మిరప ఇతర పంటల విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఎరువులు,పురుగుల మందుల దుకాణ డీలర్లు ఎమ్మార్పీకి మించి అమ్మితే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారిణి హేమలత,వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ఎండి ఖాద్రిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణంలో ఉన్న ప్రతి విత్తనానికి సోర్స్ సర్టిఫికేట్ తప్పకుండా ఉండాలన్నారు. సోర్స్ సర్టిఫికేట్ ఒరిజినల్ కాపీ ఉండాలని జిరాక్స్ కాపీ చెల్లదన్నారు. దుకాణదారులు లైసెన్స్ గడువు తేదీని ఒకసారి చూసుకోవాలని గడువు ముగిసిన లైసెన్స్ దారులు విత్తన వ్యాపారం చేయరాదన్నారు. ప్రతి డీలర్ తమ తమ క్రయవిక్రయాలు తప్పనిసరిగా ప్రతి నెల 5వ తేదీలోపు ఏవో,ఏడిఏలకు సమర్పించాలన్నారు.

ఈ నెల 14న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

హాలహర్వి,జూన్ 10,ప్రభాతవార్త : మండలంలోని విరుపాపురం గ్రామంలో ఈ నెల 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేస్తున్నట్లు అంబేద్కర్ సంఘం నాయకుడు టీచర్ మల్లికార్జున శనివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి అని తెలిపారు. బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ప్రతిఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ నెల 14న విరుపాపురంగ్రామంలో భారీఎత్తున అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలంలో ఉండే దళిత నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను వెంటనే సీజ్ చేయాలి

ఆలూరు,జూన్ 10,ప్రభాతవార్త : ఫిట్‌నెస్ లేని ప్రైవేటు విద్యాసంస్థల స్కూల్ బస్సులను వెంటనే సీజ్ చేయాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లక్ష్మి నారాయణలు అన్నారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 12న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పున:ప్రారంభం అయ్యే నేపథ్యంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుకునేందుకు వివిధ రకాల ఎత్తుగడలు వేస్తున్నారన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పెద్దఎత్తున ప్రకటనలు చేస్తూ తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా తల్లిదండ్రులు పట్టణాల్లో పిల్లలను చదివించేందుకు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేటు విద్యాసంస్థల సంస్థల యాజమాన్యాలు గ్రామాల నుండి పిల్లలను పట్టణంలోని పాఠశాలకు తీసుకొచ్చేందుకు బస్సులు ఏర్పాటు చేస్తున్నారని మండలంలో వివిధ ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి స్కూల్ బస్సులను ఆలూరు పోలీస్‌స్టేషన్‌లో తనిఖీలు చేసినట్లు తెలిసిందన్నారు. అయితే ఈ తనిఖీలు తూతూమంత్రంగా జరిగాయని ఆరోపించారు. సెయింట్ జాన్స్ స్కూల్ యాజమాన్యం బస్సుల్లో విద్యార్థులను పరిమితికి మించి గ్రామాల నుండి తీసుకురావడం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు మండిపడ్డారు. అలాగే సాయిశ్రీ ప్రైవేటు విద్యార్థులను బస్సుల్లో కాకుండ టాటాఏసి ఆటోలో వివిధ గ్రామాల నుండివిద్యార్థులను తరలిస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, అలాగే ఫిటినెస్ లేని బస్సులు వెంటనే సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు..

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

ఆదోని,జూన్ 10,ప్రభాతవార్త : ప్రతిఒక్కరు ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రక్తదాత శ్రీరామ్ అన్నారు. శనివారం వెలురు(తమిళనాడు) పట్టణం సిఎంసి రాణి పేట్ క్యాన్సర్ ఆసుపత్రిలో కర్ణాటక రాష్ట్రం రాయచూర్ పట్టణానికి చెందిన బసవన్నగౌడ్ పేషెంట్‌కు కిడ్నీ క్యాన్సర్ ఉండడం వల్ల అత్యవసరంగా ఎ-విఈ బ్లడ్ అవసరం అయితే ఆదోని జనసేవా సామాజిక సేవా సంస్థ కార్యదర్శి విరుపాక్షి స్వామికు సమాచారం ఇవ్వగానే రక్తదాత శ్రీరామ్‌కు ఒక ఫోన్ చేయగానే వెంటనే స్పందించి తమిళనాడు వెలురుకు వచ్చి రక్తదానం చేశారు. ఫ్రెండ్స్ స్వచ్ఛంధంగా 33సార్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందవరం మల్లికార్జునగౌడ్,విరుపాక్షి స్వామిలు పాల్గొన్నారు.

పర్యాటక శాఖ మంత్రి అర్‌కె రోజా రాజీనామా చేయాలి

కోవెలకుంట్ల,జూన్ 10,ప్రభాతవార్త : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అర్‌కె రోజా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని బిజే పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జిగాళ్ల లిం గన్న అన్నారు. శనివారము కోవెలకుంటలో విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల అవుఏకు జలాశయములో బోటు ప్రమాదానికి పైతిక బాద్యత వహిస్తున్న రాజీనామా చేయాల న్నారు.కాలంచెల్లిన మరబోట్లురెన్యువల్ కానీ బోట్లుజాలాశయంలో తిరగడమువలన పర్యాటకు అందోళన చెందుతున్నారని చెప్పారు. జలాయ శము పక 2ను ప్రపంచ వింతల్లో ఏదవ స్థానములో ఉన్న బెలంగుహలు ఉన్నాయని అ దారిలో ఈ జల శయము ఉందని చెప్పారు. అక్కడి వెళ్లు ప్రతలి పర్యాటకులు జలాశయము చూడటానికి తప్పక వెల్లుతారని చెప్పారు. ఇక్కడజరిగిన ప్రమాదములో ఏకంగ ముగ్గురు వ్యక్తులు మృతి చెందడముతో బోటింగు చేయాలంటే పర్యాటకులు భయపడుతున్నారని చెప్పారు.ప్రమాదము జరిగి నెల రోజులు నడిచిన అవాక మంత్రి ఒక్క సారి కడా జలాశయాన్ని సందర్శించడము గాని చివరకు ప్రమాదము ఒక్క స్టేట్‌మెంటు కూడా ఇవ్వక పోవము చాలా దురదష్టకరమని చెప్పారు. ఈ ప్రమాదములో ఒక ఉపాద్యాయురాలు, ఒక శాస్త్రవేత్త, ఒక డాక్టరు కావల్సిన యువతి చెందితే శాఖ మంత్రి గా ఉంది కూడా మృతులు ముగ్గురు స్త్రీలే మీరు కూడా స్త్రీనే కదా దీని బట్టి చూస్తే మహిళలంటే మీకు మీ పార్టి నాయకులకు ఎంత గౌరవము ఉందో ఇట్లే అర్థము అవుతుందని విమర్శించారు. అందుకు మీలాంటి వారుఅ శాఖకు పనికి రారని అందుకే మీరు రాజీనామా చేయాలని డిమాండు చేశారు.

ఘనంగా పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ

చాగలమర్రి,జూన్10,ప్రభాతవార్త: చాగల మర్రి పట్టణ శివార్లలోని కట్టమీదిస్వామికి వెళ్లే రహదారిలో గల అడ్డవాగు వద్ద గంగాభవాని ఆలయంలో పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజల్లో ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మయ్య యాదవ్,ప్రతాప్‌రెడ్డి ,నాగయ్య ,ప్రసాద్,హిందు సంఘం సభ్యులు గుత్తి నరసింహులు,తల్ల నాగరాజు యాదవ్,ఆవుల కృష్ణయ్యయాదవ్, మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి,నవీన్,లక్ష్మినారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులను అవమానపరుస్తున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

నంద్యాల టెక్కె, జూన్ 10, ప్రభా తవార్త: కస్తూరిబాగాంధీ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు విద్యాకానుక కిట్ల ప్యాకింగ్ పనులు అప్పగించి అవమానపరుస్తున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజను కార్యదర్శి ఎం.శంకర్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజను కార్యదర్శి ఎం.శంకర్ మాట్లాడుతూ జూన్ 12 నుండి పాఠశాలలు పున: ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యాకానుక కిట్లను ప్యాకింగ్ చేయడానికి కేజీబీవీ ఉపాధ్యాయులకు పురమాయించడం ఆక్షేపిస్తున్నామన్నారు. కస్తూరిబా పాఠశాలల ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనాలు అంతంత మాత్రమేనని వారికి విద్యాకానుక కిట్లను ప్యాకింగ్ పనులను అప్పగించి వారిపై మరింత పనిభారాన్ని పెంచారని ఆరోపించారు. ఉపాధ్యాయులను పాఠాలను బోధించడానికి మాత్రమే ఉపయోగించుకోవాలి గాని కార్మికులు చేసే పనిని వారికి అప్పగించడం చూస్తే ఉపాధ్యాయ వృత్తిని కించపర్చడమే తప్ప మరొకటి కాదని ఇందుకు బాధ్యులైన విద్యాశాఖ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో కేజీబీవీ ఉపాధ్యాయుల తరుపున విద్యార్థి, కార్మిక, ప్రజాసంఘాలతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈసమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎస్ఎండీ.రఫీ, ఐఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి ఎస్.చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడిని అరికట్టేందుకు జీవో 1,42లను పూర్తిస్థాయిలో అమలుపర్చాలి

నంద్యాల టెక్కె, జూన్ 10, ప్రభాతవార్త: కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల దోపిడిని అరికట్టేందుకు జీవో నంబరు 1, 42లను పూర్తిస్థాయిలో అమలు పర్చాలని అఖిలభారత విప్లవ విద్యార్థి సంఘం (ఏఐఆర్ఎస్ఓ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ డిమాండ్ చేశారు. శనివారం టీయూసీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులను అక్రమంగా వసూలు చేస్తున్నాయని అన్నారు. విద్యను అంగడిలో సరుకుల్లా అమ్ముకుంటూ లక్షలాది రూపాయలు దోచుకుంటున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్ యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి విద్యాసంస్థల్లోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, టై తదితర విద్యాసామాగ్రిని అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు. విద్యాసామాగ్రిని తమ పాఠశాలల్లోనే కొనుగోలు చేయాలని బయట కొనుగోలు చేస్తే ఉపయోగపడవని తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25శాతం ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని ప్రభుత్వ నిబంధనలను అమలు చేయని విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐఆర్ఎస్ఓ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈసమావేశంలో నంద్యాల డివిజను కార్యదరిగా పిచ్చికే లోకేష్‌ను ఎన్నుకోవడం జరిగిందని ప్రధాన కార్యదర్శి ఆనంద్ తెలిపారు.

3వ రోజు కొనసాగిన రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు

నంద్యాల విద్య, జూన్ 10, ప్రభాతవార్త: అండర్ -19 విభాగంలో జరుగు తున్న ఫిడే ర్యాకింగ్ రాష్ట్ర స్థాయి ఓపెన్ చెస్ పోటీలు మూడవరోజు కొనసాగినట్లు టోర్నమెంట్ డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి తెలిపారు. నం ద్యాల జిల్లా చెస్ సంఘం ఛైర్మెన్ డా.జి. రామకృ ష్ణారెడ్డి, అధ్యక్షుడు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా.రవికృష్ణ అధ్యక్షతన నంద్యాల రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శనివారం జరిగిన పోటీలలో పలు జిల్లాలకు చెందిన చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారు. నేడు జరిగిన పోటీలలో 6వ రౌండ్ ముగిసే సమయానికి తిరుపతి జిల్లాకు చెందిన క్రీడాకారుడు విశాల్ చౌదరి 6పాయింట్లకు 5.5పాయింట్లు సాధించాడని అలాగే కోనసీమ జిల్లాకు చెందిన సాత్విక్ 5.5పాయింట్లు సాధించి ముందంజలో ఉన్నట్లు ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీవీ.శర్మ తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో వివిధ జిల్లాకు చెందిన 70మంది వరకు క్రీడాకారులు పాల్గొంటున్నట్లు ఆర్గనైజర్లు తెలిపారు. ఈ టోర్నమెంటులో విజేతలుగా నిలిచిన వారు ఆంధ్ర ప్రదేశ్ తరుపున జాతీయ స్థాయిలో జరిగే చదరంగం పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విజేతలకు ఆదివారం జరిగే ముగింపు సభలో పతకాలు, ట్రోఫీలు అందజేస్తామని నిర్వాహకులు రామసుబ్బారెడ్డి తెలిపారు.

పుస్తక పఠనం వల్ల విజ్ఞానం వికసిస్తుంది -తహాశీల్దార్ షెక్ మోహిద్దిన్

శిరివెళ్ల, జూన్ 10, ప్రభాతవార్త : పుస్తక పఠనం వల్ల ప్రతిఒక్కరికి మానసిక వికాసం, విజ్ఞానం వికసిస్తుందని తహాశీల్దార్ షేక్ మోహిద్దీన్ పేర్కొన్నారు. స్థానిక గ్రంధాలయంలో వేసవి శిక్షణా శిబిరాల ముంగిపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రతిభ చాటుకున్న చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో స్థానిక గ్రంధాలయ అధికారిని సుజాత, రిటైర్డు ఎంఇఓ మహాబూబ్ బాష, ఇతర అధికారులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పాణ్యం, జూన్ 10, ప్రభాతవార్త : మండలంలోని సుగాలిమెట్ట గ్రామ సమీపంలో గల కొత్త చెరువు వద్ద శనివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని భాస్కర్‌రెడ్డి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల మేరకు మండలంలోని గోనవరం గ్రామానికి చెందిన నాగిరెడ్డి భాస్కర్‌రెడ్డిగా గుర్తించడం జరిగిందన్నారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలి - సిపిఎం

కర్నూలు మున్సిపల్, జూన్ 10, ప్రభాతవార్త : ట్రూ అప్ సర్దుబాటు ఎఫ్ పి పి సి ఏ ఇలా రక రకాల పేర్లతో జనాన్ని భాదేస్తున్న వైసీపీ సర్కార్ ఏనాడో వాడుకున్న ఆనాడే బిల్లు కట్టెసినా విద్యుత్ సంస్థలు లెక్కలు వేసుకొని మీరు చెల్లించిన బిల్లులో చాల లేదనిఇ నేపంతో జగన్ ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారాలు వేస్తుందని మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా వ్యవహరిస్తా ఉందని సిపిఎం నగర కార్యదర్శి ఎం రాజశేఖర్ ధ్వజమెత్తారు. పాతబస్తీలో పూల బజార్ నందు సిపిఎం పార్టీ ఓల్డ్ సిటి కమిటీ అధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని నిరసన కార్యక్రమం నగర కార్యదర్శి వర్గ సభ్యులు డి అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించిన నగర కార్యదర్శి ఎం రాజశేఖర్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు ఇంటిపన్ను, కొళాయి పన్ను, చెత్త పన్నుకూడ కట్టించుకుంటున్న ఈ చెత్త ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని నిత్యావసర ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరగొడుతున్న వైసీపీ సర్కార్‌కు ఇది చాలదని మళ్లి యూనిట్‌కు రూ.40 పైసల చొప్పున కరెంటు చార్జీలు పెంచడం హేయమైన చర్యగా వారు అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోధీ నాయకత్వంలోని బిజెపి అడుగులకు మడుగులు వేస్తు తన అంటే తందానా అంటూ వైసీపీ సర్కార్ వ్యవహారం ఉందని వారు నిప్పులు చెరిగారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కెవి సుబ్బయ్య, రవికుమార్, ఘెర రఫీక్ అబ్దుల్ రహిమాన్, ఈశ్వర్, మాదన్న, జయమ్మ, ఇంతియాజ్, జయరాజ్, గిడ్డయ్య, షకీల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

వేదావతి ప్రాజెక్టు 8టిఎంసిలతో నిర్మించాలి :- సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

ఆలూరు,జూన్ 10,ప్రభాతవార్త : వేదావతి ప్రాజెక్టు 8టిఎంసిలతో నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అన్నారు. శనివారం పట్టణంలో సిపిఐ ఆద్వర్యంలో తాలుక స్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటిశెట్టిలు హాజరై మాట్లాడుతూ ఐదేళ్లకోసారి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల హామీలకు హద్దే ఉండదన్నారు. అవి నెరవేర్చే అవకాశాలు ఉన్నాయా..లేదా..అని కూడా చూడరని గెలుపే లక్ష్యంగా ఎన్నెనో న్నా చేస్తామని..గత పాలకులు ఏమి చేయలేకపోయారని ప్రజలను మభ్యపెట్టిస్తుంటారన్నారు. 2019ఎన్నికల సమయంలో జిల్లాలో నాయకులు ఇచ్చిన హామీలు వాటి తాజా పరిస్థితి చూస్తే హామీలు గాలికొదిలేసినట్లు తేటతెల్లమవుతుందన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయిందని హామీలను ఎమ్మెల్యేలు అటకెక్కించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌తో పాటు స్థానిక నాయకులు ఇచ్చిన ప్రధాన హామీల అమలు అతీగతి లేదన్నారు. గుండ్రేవుల,వేదాతి,ఆర్డీఎస్ తదితర ప్రాజెక్టులపై ఒక్క అడుగు ముందుకు పడలేదని వాపోయారు. రాబోయే రోజుల్లో ప్రాజెక్టుల కొరకు ఉద్యమాలకు పూనుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విరుపాక్షి,జిల్లా కమిటీ సభ్యులు భూపేష్,దేవనకొండ మండల కార్యదర్శి నర్సారావు,హొళగుంద సహాయ కార్యదర్శి మారెప్ప,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడు మృతి..

హాలహర్వి,జూన్ 10,ప్రభాతవార్త : మండల పరిధిలోని కామినెహాల్ గ్రామానికి చెందిన కార్మికుడు విజయ్(25) ప్రమాదవశాత్తు ఫ్యాక్టరీలో మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు కామినహాల్ గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ కర్ణాటకలోని కారేకల్ బసవయ్య ఫ్యాక్టరీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోజులాగే శనివారం విజయ్‌కుమార్ ఉదయం 10గంటలకు డ్యుటీ వెళ్లాడు. అక్కడ మిషన్‌పై పనిచేస్తుండగా కాలుజారి కిందకు పడ్డాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం బళ్లారికి తరలిస్తుండగా మార్గమద్యలో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మోక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటికి పెద్దకొడుకు అయిన విజయ్‌కుమార్ ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

గ్రామాల్లో అందరితో కలిసి మెలసి ఉండాలి

- విఆర్‌పిఎస్ నాయకులు సుభాష్ చంద్రబోస్

రచ్చుమర్రి(మంత్రాలయం),జూన్ 10,ప్రభాతవార్త : మండలంలోని వాల్మీకులందరు ఇతర కులాల వారితో అన్నదమ్ములుగా కలిసి మెలసి ఉండాలని విఆర్‌పిఎస్ నాయకులు సుభాష్ చంద్రబోస్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో వాల్మీకులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏరువాక పౌర్ణమి పర్వదినం సందర్భంగా జరిగిన సంఘటనలో వాల్మీకులపై అక్రమంగా కేసులు బనాయించడం దారుణమన్నారు. ఇప్పటికైనా పోలీసులు ఘర్షణలో సంబంధం లేని వాల్మీకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంభీమ్‌నాయుడు,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధే తమ లక్ష్యం - సర్పంచ్ ఎంబి పార్వతి

ఆలూరు రూరల్,జూన్ 10,ప్రభాతవార్త : గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని మూసానపల్లి గ్రామ సర్పంచ్ ఎంబి పార్వతి, వైసిపి నాయకులు సోములు అన్నారు. శనివారం గ్రామంలోని అండర్ గ్రౌండ్ ట్యాంక్,మంచినీటి ట్యాంకు, ఓవర్ ట్యాంకు,పశువుల తొట్టిలను పంచాయతీ సిబ్బందితో క్లీనింగ్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడతామన్నారు. గ్రామంలో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

వైభవంగా సోమలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

తుగ్గలి,జూన్ 10,ప్రభాతవార్త : మండల పరిధిలోని నునసరాళ్ల గ్రామంలో శనివారం సోమలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట గ్రామపెద్దల సమక్షంలో వైభవంగా జరిగింది. సోమలింగేశ్వర స్వామి,శ్రీ గణపతి,శ్రీ నందిధ్వజ స్థంభం శిఖర నాభి శిల నాగదేవతల విగ్రహాల ప్రతిష్టను మూడురోజులుగా వివిధ రకాల హోమాలు,ప్రత్యేక పూజల నడుమ శ్రీ హంపి విరుపాక్ష విద్యారణ్య మహాసంస్థాన పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ చేత నూతన విగ్రహాల ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు. నూతన సోమలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టకు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ స్థానిక వైసిపి నాయకులు గోపాల్‌రెడ్డి,రంగారెడ్డి,ఆలయ ధర్మకర్త ప్రతాప్‌రెడ్డి,సుదర్శన్‌రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ రమణారెడ్డి,మండల నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. నూతన ఆలయ విగ్రహాల ప్రతిష్టకు బంధువుల రాకతో ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. అలాగే భక్తులతో సోమలింగేశ్వర స్వామి దేవాలయం కిటకిటలాడింది. భక్తులు ఆలయం వద్ద చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు.

తెదేపా పార్టీ కార్యాలయాన్ని పరిశీలించిన కెఈ శ్యాంబాబు

మద్దికెర,జూన్ 10,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలో తెదేపా నూతన కార్యాలయ భవనాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయ భవనాన్ని ఏర్పాటు చేయాలని మండల టిడిపి నాయకులు చాలా కాలం నుండి అడుగుతూ వస్తున్నారని అందులో భాగంగా కార్యాలయ భవనాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ప్రస్తుతం మండలంలో పార్టీ బలంగా పుంజుకుందని భవిష్యత్తులో మరింతగా పుంజుకునేవిధంగా రూపకల్పన రూపొందించామన్నారు. తాలుకలో యువగళం పాదయాత్రతో తెలుగు తమ్ముళ్లలో మరింత ఉత్సాహం పెరిగిందన్నారు. మండలంలో త్వరలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి పార్టీ దిశ నిర్దేశాలతో ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాలుక తెలుగు యువత అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్,వార్డుమెంబర్ లక్ష్మీనారాయణ,టౌన్ ప్రెసిడెంట్ గడ్డం రామాంజనేయులు,టైలర్ హరి,మాస్టర్ టైలర్,మాజీ ఎంపిటిసి కృష్ణ,సోషల్ మీడియా భాషలు వున్నారు.

12న ఎమ్మెల్యే శ్రీదేవి రాక

మద్దికెర,జూన్ 10,ప్రభాతవార్త

ఈ నెల 12న సాయంత్రం నాలుగు గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవమ్మ మండల కేంద్రంలోని సాయినగర్‌కు వస్తున్నట్లు వైసిపి మండల కన్వినర్,జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి,ఎంపిపి అనిత యాదవ్,సర్పంచ్ బండారు సుహాసినిలు శనివారం విలేకర్లకు తెలిపారు. కావున వైసిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,నారాయణరెడ్డి అభిమానులందరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గడప గడపకు సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

చాగలమర్రి,జూన్10,ప్రభాతవార్త: గడప గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. చాగలమర్రి పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ బాబులాల్, మండల అధ్యక్షులు రామిశెట్టి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, ఉపమండల అధ్యక్షులు ముల్ల రఫి, నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఇంటింటికి తిరిగి ప్రభుత వ్ం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వానికి ప్రజల్లో లభించని ఆదరణ ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రజలు, రైతులకు, అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడం తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్, ఎంపిటిసిలు పత్తి నారాయణ, లక్ష్మిరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వెంకటరమణ, జిల్లా ప్రచార కార్యదర్శి గణేష్‌రెడ్డి, సింగిల్ విండో అధ్ యక్షుడు దస్తగిరి, ఫయాజ్, చక్రంబీడీ అధినేత షబ్బీర్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ జావీద్, షబ్బీర్, ఖాదర్ బాషా, బురానుద్దీన్, గేట్ల మాబు, వైసీపీ నాయకులు జగదీశ్వరరెడ్డి, బొల్లవరం శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, నాయబ్ రసూల్, మదార్ వలి, మెడికల్ స్టోర్ నాగేంద్ర కుమార్, ఐడియా బాబు, తోడేళ్లపల్లి సర్పంచ్ గోవిందయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాసులు, ఆదవేణి రవి, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపిడివో మహమ్మద్ దౌలా, ఈవోఆర్డీ నాగేంద్రయ్య, ఏఈలు కొండారెడ్డి, షాజహాన్, సైపుల్లా, ఏపీవో నిర్మలాదేవి, వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏడు సార్లు విధ్యుత్ చార్జీలు పెంచిన జగన్ ప్రభుత్వం

నందికొట్కూరు,జూన్ 10,ప్రభాతవార్త: వై.యస్.ఆర్.సి.పి.గడిచిన నాలుగు ఏళ్ళ పాలనలో ఏడు సార్లు విధ్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపిందని నంద్యాల పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి తెలిపారు. శనివారం బ్రాహ్మణకొట్కూరులో టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విధ్యుత్ చార్జీల పెంపుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు జగన్ పాలనలో సామాన్యుడు బ్రతకలేని పరిస్థితి నెలకొందని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, చెత్తపన్ను అంటు భారాలు మోపుతున్నారని, ఇప్పటికే విధ్యుత్ చార్జీలు టారిఫ్‌ల కుదింపు, స్లాబ్‌ల మార్పు, ఫిక్స్‌డ్ చార్జీలు, అదనపు డిపాజిట్ల రూపంలో ఏడు సార్లు పెంచడం జరిగిందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వైకాపా ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని, టిడిపి అధ్యక్షులు విడుదల చేసిన మొదటి విడత మేనిఫెస్టో చూచి వైకాపాలో భయం మొదలైందని, అన్ని వర్గాల ప్రజల నుండి టిడిపికి మద్దతు లభిస్తున్నదని, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన విమర్శించారు.

చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఐటిడిపి రామాంజినేయులు

దేవనకొండ,జూన్ 10,ప్రభాతవార్త : మంగళగిరి టిడిపి కార్యాలయంలో ఐ టిడిపి సోషల్ మీడియా అభినందన సదస్సులో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఐటిడిపి మండల అధ్యక్షుడు జి రామాంజినేయులు అవార్డు అందుకున్నారు. ఆలూరు నియోజకవర్గంలో అత్యధికంగా 1000సభ్యత్వాలు నమోదు చేయడంతో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతో ఐటిడిపి రాష్ట్ర అధ్యక్షుడు చింతకాయల విజయ్, మహసేన రాజేష్‌ల చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఐటిడిపి మండల అధ్యక్షులు జి రామాంజనేయులు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మున్ముందు కూడా పార్టీ కోసం అహర్నిషలు సేవ చేసి మంచి గుర్తింపు తెచ్చుకునేలా పనిచేస్తానని పేర్కొన్నారు.

సోమలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కెఈ శ్యాంబాబు

తుగ్గలి,జూన్ 10,ప్రభాతవార్త : మండల పరిధిలోని నునసరాల్ల గ్రామంలో సోమలింగేశ్వర స్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పత్తికొండ టిడిపి ఇంచార్ జ కెఈ శ్యాంబాబు పాల్గొన్నారు. కెఈ శ్యాంబాబు, ఆ పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు ఆ గ్రామ స్థానిక నాయకులు దేవదాసుగౌడ్, డి రామాంజనేయులు, మహేష్‌గౌడ్‌లతో కలిసి స్వామి వారిని దరి శించుకుని ప్రత్యేక పూజలు చేసి తన మొక్కును చెల్లించుకున్నాడు. ఈ కార్యక్రమంలో బొందిమడుగుల ప్రతాప్ యాదవ్, మోహన్ రాజు, నల్లగుండ్ల రవి, మునేశ్వర్ గౌడ్, మాజీ ఎంపిటిసి చిన్నకాళీ సాహెబ్, దస్తగిరి తదితరులున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో రెండు గడ్డివాములు దగ్ధం - రూ.1లక్ష ఆస్తినష్టం

రచ్చుమర్రి(మంత్రాలయం),జూన్ 10,ప్రభాతవార్త : మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. వివరాల మేరకు గ్రామానికి చెందిన బోయ ముక్కరన్న అనే రైతు తమ పశువులకు పశుగ్రాసం నిమిత్తం ఎం తాండ రోడ్డులో వరిగడ్డి, వాములు వేశాడు. అయితే శుక్రవారం రాత్రి సమయంలో పెనుగాలులు వీయడంతో గడ్డివాములపై వెళ్లిన వైర్లు తెగిపోయి గడ్డివాములపై పడ్డాయి. ఈ సంఘటనలో రెండు గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. రైతుకు సుమారు రూ.1లక్ష నష్టం వాటిల్లింది. గడ్డివాములు కాలిపోయిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వార్తకు స్పందన
మినరల్ వాటర్ ప్లాంటు ద్వారా మంచినీరు సరఫరా

మిడుతూరు, జూన్10, ప్రభా తవార్త ; మండలకేంద్రమైన మిడుతూరులోని మినరల్ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేయడంతో మంచినీరు సరఫరా తిరిగి ప్రారంభమయ్యాయి. గత నెల రోజులుగా వాటర్ ప్లాంటులో సమస్య తలెత్తడంతో నీటి సరఫరా తాత్కాలికంగా బంద్ అయ్యింది. దీంతో ఈ సమస్యను వార్త దినపత్రికలో ప్రచురిత మయ్యింది. దీంతో స్పందించిన ఎంపీడీఓ జీఎంఎస్ రెడ్డి, ఈఓపీ ఆర్డఈ, గ్రామ సర్పంచ్ జయల క్ష్మమ్మలు మినరల్ వాటర్ ప్లాం టు మరమ్మతులపై చర్యలు తీసు కున్నారు. వెంటనే నీటి సరఫరా తిరిగి ప్రారంభమయ్యింది.

నంద్యాల డిఇఓగా సుధాకర్‌రెడ్డి - ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

నంద్యాల విద్య, జూన్ 10, ప్రభాతవార్త ; నంద్యాల నూతన జిల్లా విద్యాశాఖాధికారిగా కె సుధాకర్‌రెడ్డిని ఎఫ్ఏసిగా నియమిస్తు ప్రభుత్వం శనివారం జిఓనం.97ను విడుదల చేసింది. ఈమేరకు నంద్యాల జిల్లా డోన్ డిప్యూటి డిఇఓగా రెగ్యులర్‌గా ఉన్న కె సుధాకర్‌రెడ్డిని నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారిగా నియమించారు. అదే ఉత్తర్వుల్లో పెనుగొండ డిప్యూటి డిఇఓగా ఉన్న రంగస్వామిని సత్యసాయి జిల్లా విద్యాశాఖాధికారిగా నియమిస్తు ఉత్ర్వులు జారీ అయ్యాయి. డోన్ డిప్యూటి డిఇఓగా గత వారం రోజుల క్రితమే బాధ్యతలు చేపట్టిన సుధాకర్‌రెడ్డి అనుహ్యంగా నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారిగా నియమితులు కావడం గమనార్హం. ప్రస్తుతం జిల్లా విద్యాశాఖాధికారిగా ఉన్న మర్రెడ్డి అనురాధను నంద్యాల్లోనే కార్యాలయంలో అసిస్టెంటు డైరెక్టరు పోస్టులో నియమించారు. జిల్లా ఏర్పడినప్పటి నుంచి డిఇఓగా ఉన్న అనురాధ విద్యాశాఖను ఒక ప్రణాళికబద్ధంగా అమర్చడంలో ఎంతో కృషిచేయడం గమనార్హం. నూతనంగా బాధ్యతలు చేపట్టబోతున్న సుధాకర్‌రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ ఇచ్చే సూచనలు, అదేశాలు, సలహాలు, పాటించి జిల్లాలో విద్యాశాఖను పకడ్బందిగా నిర్వహించి ప్రతిపాఠశాలలోను విద్యాప్రమాణాల పెంపుకు, జగనన్న గోరుముద్ద పథకం, విద్యాదీవెన, జెవికె కిట్లు వంటి వాటిలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా జిల్లాను రాష్ట్రస్థాయిలో ముందుకు తీసుకెళ్లెందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ప్రభుత్వం సలమాదారు సజ్జలతో నంద్యాల ఎంఎల్ఎ శిల్పా బేటీ

నంద్యాల జూన్ 10, (ప్రభాతవార్త ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుడుసజ్జలరామకృష్ణారెడ్డితో నంద్యాల యంయల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి శనివారము బేటీ అయ్యారు. శుక్రవారము రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని కలిసిన శిల్పా శనివారము ఉదయం ప్రభుత్వం సలమాదారులు సజ్జలరామకృష్ణారెడ్డిని కలిశారు ఈసందర్భముగా నియోజక వర్గంలోని పలు అంశాలను అయనతో చర్చించినట్లు సమాచారము.

బాలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు ముస్లీం మైనార్టీ కార్యదర్శి - బాలయ్య బాబుతో క్యాలెండర్ ఆవిష్కరణ

కౌతాళం, జూన్10, ప్రభాతవార్త ; నందమూరి బాలకృష్ణ జన్మదిన శుభ సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం మండల ముస్లీం మైనార్టీ కార్యదర్శి అబ్దుల్‌రహమాన్, కుమారుడు ఆఫ్రోజ్ హైదరాబాద్ బాలయ్య నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన సందర్భంగా అభిమానుల సమక్షంలో బాలయ్యబాబు క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. బాలయ్యబాబుకు శాలువా కప్పి పూలమాలలు వేసి బహుమతిని అందించారు. అభిమానులు ఆనందానికి హద్దులు లేవు. వారి అభిమానమే మాకు మనోధైర్యాన్ని కలిగిస్తుందని, వారే సర్వమని అందరికీ మరొకసారి అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. బాలయ్య బాబును కలవడానికి అభిమానులు మూకయ్య, తదితర అభిమానులు ఫోటోలు దిగి జన్మదిన శుభాకాంక్షలు తలెఎఇయజేశారు.

పాఠశాల బస్సులు కండీషన్‌గా ఉండాలి-సిఐ యుగంధర్

వెల్దుర్తి,జూన్10,ప్రభాతవార్త : కర్నూలు జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్ ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంకు వెల్దుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్ విద్యాసంస్థల బస్సులకై అదనపు నిబంధనల గురించి తెలియజేశారు. స్థానిక సిఐ కార్యాలయంలో శనివారం ఆయన ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పాఠశాలలు ఈనెల 12న తెరచుకోనున్న సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. పాఠశాల బస్సులు కండీషన్‌గా ఉండాలన్నారు. బస్సుకు అత్యవసర ద్వారము ఉండేలా ఏర్పాటుచేసుకోవాలన్నారు. బస్సు డ్రైవర్ 60 సంవత్సరాలలోపు వారై ఉండాలన్నారు. బస్సు ఎడమవైపున ముందు భాగంలో పాఠశాల చిరునామా, సెల్‌నెంబర్, పూర్తిగా ఉండేలా అందరికి కనిపించేలా వ్రాయించాలన్నారు. బస్సులో డ్రైవర్‌తో పాటు అటెండర్ ఉండాలన్నారు. విద్యార్థులను జాగ్రత్తగా ఎక్కి, దిగేదాకా నిఘా ఉంచాలన్నారు. పాఠశాలలో సిసి కెమెరాల ఏర్పాటుతో పాటు అగ్నిప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డితో పాటు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం జలప్రతాప్, రమణ, హారిత, రాము తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ

ఎస్పీని కలిసిన రామకృష్ణ,

ఎస్పీని కలిసిన తిమ్మారెడ్డి

నంద్యాల క్రైం, జూన్ 10, ప్రభాతవార్త ; నంద్యాల ఒకటవ పట్టణ సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ ఆయన అనంతపురం జిల్లా యాడికి సర్కిల్ నుండి బదిలీపై నంద్యాలకు వచ్చారు. ఈక్రమంలో తిమ్మారెడ్డి నంద్యాల జిల్లాలో ఎస్ఐగా శిరివెళ్ళ, నంద్యాల తాలూక పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహించారు. అనంతరం పదోన్నతి పొందిన కర్నూలు వన్‌టౌన్ సిఐగా విధులు నిర్వహించి అనంతరం బదిలీపై బనగానపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధినిర్వహణ బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని సిఐ రామకృష్ణ, తిమ్మారెడ్డిలు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛంతో ఎస్పీని కలుసుకున్నారు.

నెల్లూరు జిల్లాలో క్లీన్ చీట్ చేస్తాం - నెల్లూరు కోఆర్డినేటరు బిసి

నంద్యాల,జూన్ 10,ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం పవనాలు వీస్తున్నాయని దీనికి తోడు యువగళతో యువత హెత్తిస్తున్నారని అందుకే నెల్లూరు జిల్లా 2024లోమేకపాటి, అనం, కోటంరెడ్డిలతో కలిసి క్లీన్ చిట్ చేస్తామని నెల్లూరు, ఒంగోలు జిల్లా తెలుగు దేశం పార్టి కోఆర్డినేటరు బిసి జనార్దనరెడ్డి జోష్యం చెప్పారు. హిందూపూర్ ఎంఎల్ఎ నందామూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు నెల్లూరు తెలుగు దేశం పార్టి కార్యాలయంలో పొల్టిభ్యూరో సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి, అనంనారాయణరెడ్డి కోటమరెడ్డి గిరిదర్‌రెడ్డిలతో బిసి కెక్ కట్ చేశారు. ఈసందర్భముగా పోన్ నంద్యాల ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్రంలో 2024లో అదికారము చేపట్టుతున్నామని చెప్పారు. ముఖ్యంగా ఎవరి చేసిన కర్మ వారు అనుబవించక తప్పదని సొంతం బాబాయ్‌ను హత్య చేసిన పాపము ఊరక పోదన్నారు. అలాగే మా యువనాయకుడు లోకేస్ చేస్తున్న యువగళానికి ప్రజలు బ్రహ్మరథము పట్టుతున్నారని చెప్పారు. ముఖ్యంగా సియం సొంత జిల్లాలో లోకేస్ పాదయాత్రకు ప్రజలు స్వచ్ఛందముగా తరలి రావడము చేవామని చెప్పారు. అలాగే జిల్లాలో సైకో పోవాలి, సైకిల రావాలనే మాట వింటు ప్రజలు కెరింతుల కోట్టుతున్నారని చెప్పారు. అలాగే ఈ నెల 13వ తేదిన యువగళము నెల్లూరు జిల్లాలోకి ప్రవేషిస్తుందని చెప్పారు. అక్కడ మా సోదరులు ఉదయంగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కోటమరెడ్డిగిరదరరెడ్డి, వెంకటగిరి ఎంఎల్ఎ పెద్దాయయన అనంరాంనారాయాణరెడ్డి ముందుండి నడిపించడానికి పూనుకున్నారని చెప్పారు. అందుకే కోటమరెడ్డి శ్రీదరరెడ్డి, అనంనారాయణరెడ్డి మేకపాటి చంద్రశేఖరెడ్డి త్వరలో సైకిల్ఎక్కుతున్నారని చెప్పారు. మా జాతీయ పార్టి అద్యక్షుడు సమయంల చూసుకుని వీరిని చేర్చుకుంటారని చెప్పారు. కడప జిల్లాలో కొనసాగుతున్న యువగలము ఎక్కడ చూసిన జనం ప్రభంజనము లాగా వస్తున్నారని చెప్పారు. దీనితో వైసిపి నాయకులకు వనుకు పుట్టుతుందని చెప్పారు. ఈ నెల 13వ తేదిన యువగళము నెల్లూరు జిల్లాలోకి ప్రవేషిస్తుందని చెప్పారు. యువగళము నెల్లూరు ఉన్న మొత్తము స్థానాలను క్లీన్ చిట చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఐటీడీపీ సభ్యులకు చంద్రబాబు అభినందనలు

గడివేముల, జూన్10, ప్రభాతవార్త ; మంగళగిరిలో టీడీపీ జాతీయ పార్టీ కార్యాలయంలో సోషల్ మీడియా అభినందన సభలో ఐటీడీపీ తరపున పార్టీ ఇచ్చిన అన్ని పనులను బాధ్యతగా చేసిన కొంతమంది ఐటీడీపీ సభ్యులను చంద్రబాబునాయుడు సర్టిఫికెట్స్, గిఫ్ట్‌లతో అభినందించారు. గడివేముల మండలం ఐటీడీపీ పాణ్యం నియోజకవర్గం ఇన్‌చార్జి వడ్డే బీవీఎన్ రాజుకు చంద్రబాబునాయుడు చేతులమీదుగా సర్టిఫికెట్ అందజేశారు. ఐటీడీపీ బీవీఎన్ రాజు మాట్లాడుతూ టీడీపీ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం ఐటీడీపీ సభ్యులు సోషల్ మీడియా వేదికగా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఉత్సాహంగా పనిచేసి 2024లో జరిగే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. పాణ్యం నియోజకవర్గ ఐటీడీపీ వైస్ ప్రెసిడెంట్ బాబునాయక్ (స్పోర్ట్స్ పర్సన్) పల్లపు రమణలకు సర్టిఫికెట్లు అందజేశారు.

గుండెపోటుతో హెడ్‌కానిస్టేబుల్ మృతి

సిబెళగల్,జూన్10,ప్రభాతవార్త: మండల కేంద్రమైన సిబెళగల్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎస్.నాగేశ్వరరావు(51) గుండెపోటుతో మృతి చెందారు. వివరాల మేరకు హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వరరావు కర్నూలులో నివాసం ఉంటూ విధులు నిమిత్తం రోజు సిబెళగల్‌కు వస్తుపోతుండేవారు. అయితే విధుల్లో భాగంగా శనివారం కర్నూలులో గూడూరు వయా గుండ్రేవుల ఆర్టీసీ బస్సులో వెనుక సీటులో కూర్చున్నారు. కాగా కూర్చున్న సీటులోనే గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. అయితే హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వరరావు దిగాల్సిన గుం డ్రేవుల స్టాఫ్ రావడంతో కండెక్టర్ హెడ్‌కానిస్టేబుల్‌కు స్టాఫ్ వచ్చిందని తెలిపేందుకు వెళ్లి అతన్ని తట్టడంతో ఉలుకు పలుకు లేకపోవడంతో మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో కండెక్టర్ సిబెళగల్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో సీఐ శ్రీధర్, ఎస్ఐ పీరయ్య, సిబ్బంది హుటాహుటినా గుండ్రేవుల గ్రామానికి చేరుకుని హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వరరావు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. నాగేశ్వరరావు మృతితో భార్య, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

వ్యాపారుల సమస్యలను పరిష్కరించండి
- విజయసాయిరెడ్డికి నంద్యాల జిల్లా వాణిజ్య అధ్యక్షులు విన్నపం

నంద్యాల, జూన్ 10, ప్రభాతవార్త ; రాష్ట్రంలో వ్యాపారుల సమస్యలను పరిష్కరించాలని అందుకు ప్రభుత్వం కృషిచేయాలని వాణిజ్య విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు అడ్డగాళ్ళ మల్లిఖార్జున వైసీపీ పార్లమెంటు సభ్యులు విజయసాయిరెడ్డిని కోరారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు శనివారం ఎంపీ విజయసాయిరెడ్డి అధ్యక్షతన పార్టీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో వాణిజ్య విభాగ కమిటీల ప్రతే్యక సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో పలు వ్యాపారాలకు సంబంధించిన సమస్యలు వ్యాపారస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎంపీ దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి నంద్యాల్లో వ్యాపారులకు వచ్చిన సమస్యలను పరిష్కరించి సహాయ కార్యక్రమాలను ఎంపీకి వివరించారు. సమావేశంలో కుప్పం ప్రసాద్, మురళీకృష్ణల అధ్వర్యంలో సమావేశం జరిగింది.